The FirstTelugu Bi-weekly in Andhra Desa TheNewspaper Teluguonly for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDNUSTDAY 31-5-33

ఒకవారము తరువాత ప్రాతిప్రతికకోరిన ఇంక వెలకు పరిమితి లేదు.

102673

సంపుటము ౮ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ జ్యేష్ఠ శు॥ ౭ బుధవారము ౩౬-౮-౧౩౪౨ ఫ॥ { సంచిక ౮

ఉద్యోగ నియామకములు మొదలునవి

హైకోర్టు జడ్జిగానుండి చాలింపుకొన్న గిరిరావుగారు జుడిషియలు కమిటీ సభ్యులుగా నుండి చనిపోయిన నవాబు సమద్ నవాజ్ జంగ్ బహదరుగారి స్థానములో నియమింపబడినారు.

మి. షు. వ. నిజాముగారి సేవలకు ఫోర్ట్సుకానాను కే జిల్లను ఏసుకొనుట గితవారము జరిగెను. యిప్పటికి ౨౦౦ మంది ఏసుకొనబడిరి.

అధికారుల అనుగ్రహము

మహోన్నతవహించిన నిజాం ప్రభుత్వములో విద్యాశాఖకును పోలీసుశాఖకును కలిసి కార్యదర్శియగు నవాబు జుల్కదర్ జంగ్ బహదరుగారు యితరగ పైవేట్ కార్యదర్శిగా నుండిన నవాబు నాజర్ జంగు బహదరుగారితో కలిసి మల్కాపేటలోనున్న క్రైస్తవియా ఉస్మానియా పాఠశాలను తేది ౧౦-౨ నాడు చూచి ఆచటిపిల్లలను పరీక్షించి తృప్తిజెందిరి. బాలురకై ౫౦ రూప్యములను యిచ్చిరి. భవిష్యత్తులో గూడ పాఠశాల వృద్ధిపై తమదృష్టి నుంచెదమనిరి.

విషాదము

ఆంధ్రనాయకులును, యాదవ సంఘోద్ధారకులును, జ్ఞానసంపన్నులును, సంఘాభివృద్ధికై యావచ్ఛక్తిని వినియోగించి యుత్సవాదికల నెరవేర్చిన శ్రీయుత సంఘం సీతారామయ్య యాదవగారు ౨౬-౫-౩౩ శుక్రవారం ఉదయం ౧-౪౦ ఘంటలకు కీర్తిశేషులగుట మాకత్యంత శోకమును తీసినదట్టము వారి నివసనములో సందియము లేదు.

విద్యార్థులకు, బీదలకు, దిక్కులేనివారికి సహాయము చేయుటకు కటిబద్ధులు పాటుపడుటయేగాక మతాంతర సహనము, సర్వజనసమతము, వెల్లడించుట పనులెన్నియో చేసి సంఘ సంస్కారము నకు కాంతియో తోడ్పడిరి.

జన్మతో మందిగను, మరణకాలమున యీనన్ను సైనప్పుడు సగూహి లక్ష్యసాధ్యము పూర్తిగా నెరవేర్పలేకపోయిన నని చింతించిరి.

బల్లాంధ్రనాయకుడుగనుండి, భాషాసేవను, సాంఘిక సేవను, యింకా మిక్కిలి జాతిసేవయుజేసి, అకాలపు మరణము బొందిన శ్రీవారి యాత్మకు శాంతి కల్గుగాక.

ఇట్లు,
సంఘ శ్రేయోభిలాషి,

ఉర్దు సాహిత్యాభివృద్ధి విచారము

గత శుక్రవారము ౧౯ వ తేదినాడు ఆసిస్టెంటుఅకౌంటెంటు జనరలుగు అబుర్ రజాముగారి యింటిలో సాయంత్రము ౬ గంటలకు సాహిత్యవిదులు కూడి ఉర్దు సాహిత్యమును వృద్ధి చేయుటకును ప్రస్తుతికవిల్ల పద్ధతిని మార్చుటకును మార్గములను విమర్శించిరి. మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారును, నవాబ్ అయాయార్ జంగ్ బహదర్ గారును, నవాబ్ ఫసహత్ జంగు బహదరుగారును, అంజుమనబాను గారును యింకను యితరులును కలిసి ఒక కమిటీ ఏర్పరుపబడెను. వీరుచేయు తీర్మానములు మరొక ఉపసంఘముచే రాబోవు కొన్ని రోజులలో విచారింపబడును. ఈకమిటీవారింకను ప్రసిద్ధకవుల పద్యములను విమర్శించెదరు. పరభాషలనుండి ఉర్దులోనికి ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క పత్రికాలయమువారు తర్జుమాచేసిన గ్రంథములను పరిశీలించెదరు.

శ్రీ లక్ష్మి పండ్లపొడి

ఉపయోగము శుభ్రముచేయుటయేగాక పండ్లనొప్పులు చిగుళ్ళ వాపులు, నెత్తురుకారుట మున్నగు నన్నిరకా అన్ని పంటివ్యాధులు పోగొట్టును. ఒకసారి వాడి చూడుడు. వ్యాపారస్తులకు విశేషకమీషను యివ్వబడును. ఇందులో ఉప్పురకము, తీపిరకము అని రెండురకాలు ఉన్నవి. డబ్బా ౦-౧-౦ తోను దు౧-౧౪-౦

పి. యల్. నారాయణ అండుకో సోలేఏజంటు
శ్రీలక్ష్మి టూతుపౌడరు అండ్ కమిషను ఏజంట్సు
సుల్తానుబజారు, దూద్ బావి హైదరాబాదుదక్కన్.

భగవాన్ నారాయణ్ జీ అస్తరువ్యాపారము

మహబూబ్ గంజ్ హైద్రాబాద్

మావద్ద అన్నిరకముల ... అత్తరులు తెలుసు ... వేంకటలు ... అ...

సన్ లైఫు అషూరెన్సు కంపెనీ

కనడా

స్థాపితము — ౧౮౬౫ ప్రధానకార్యాలయము:—మాంట్రియల్.

౧౯౩౨ కు స్టేట్మెంటు

౧౯౩౨ డిశంబరు ౩౧ నాటికి అమలులోనున్న భీమాల మొత్తములు రూ ౮,౦౨,౪౫,౨౬,౧౧౮

ఈ పెద్దమొత్తము సుమారు పదిలక్షలమంది సన్ లైఫు పట్టాదారులు కూడబెట్టుచున్న ఆస్తి. అది యితరములోనే వారికిగాని వారిరక్షణ పొందవలసినవారికిగాని చెల్లింపదగినది కాగలదు. ఈ విషయము సాంఘికముగను ఆర్థికముగనుకూడ చాలాముఖ్యమైనది. కంపెనీని దృఢము చేయుచున్నది.

క్రొత్తగా చెల్లించబడిన భీమాలు	౭౭,౮౩,౫౩,౨౬౫
మొత్తము ఆదాయము	౪౩,౯౮,౩౮,౯౩౫
మొత్తము ఖర్చుచేయబడిన సొమ్ము	౩౯,౭౧,౫౪,౧౯౦
పట్టాదారులకు, అనుభవదార్లకు చెల్లింపబడిన మొత్తములు	
౧౯౩౨ వ సంవత్సరములో	౨౯,౧౭,౮౩,౭౪౭
కంపెనీ ఏర్పరచినది మొదలు	[illegible],౩౫౩
ఆస్తి	౧,౬౭,౫౧,౬౭,౩౪౧

బాండ్లు; గవర్నమెంటు, మునిసిపాలిటీ, పబ్లికుయుటిలిటీ ఇంకను యితరమైన స్టాకులు: ప్రత్యేకముగా కోరుకొన బడినవి, సాధారణమైనవి కావు: అనుమానములపై అప్పులు, అసలు ఆస్తి, కంపెనీ పాలసీలపై అప్పులు, బ్యాంకులో నగదు, యింకను యితరఆస్తి.

అప్పులు	౧,౬౩,౬౨,౭౬,౪౯౫

ఈమొత్తములో పదింటికి తొమ్మిదిపాళ్ళుపట్టాలు చెల్లించుటకై రిజర్వుగా ఉన్నది. పట్టాలు చెల్లింపవలసిన కాలమురాగానే వాటిని చెల్లించుటకు ఏ ఆటంకములేక వీలగునట్లు ఈ మొత్తము గ్యారంటీగా ఏర్పాటుచేయబడినది.

చెల్లించబడిన మూలధనము రూ ౫౪,౭౯,౪౫,౨ లు	
వాటాదారుల లెక్కలో బాకీగాయున్న మిగత ధనము ...	౯౩,౫౯,౧౮౧
అనుమానము, అసలుఆస్తి—వీటి డిప్రిసియేషనుకు (విలువతగ్గుచో దానిని భర్తీచేయుటకు) గాను రిజర్వు	౧,౩౦,౯౯,౧౩౪
మిగులు (అప్పు యేమీ నున్నది)	౧,౬౪,౩౨,౭౫౧
	౩,౮౮,౯౧,౦౪౬

కనడారాజ్యముయొక్క భీమాశాఖవారును, యునైటెడుస్టేట్సుయొక్క "నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ యిన్సూరెన్సుకమిషనర్సు" అను సంఘమువారును, కనడాలోని రాష్ట్రములయొక్క యినూరెన్సు సూపరింటెండెంట్లును ఏర్పరచిన పద్ధతుల ననుసరించి ఆస్తి లెక్కచేయ బడినది.

పట్టా రిజర్వుల లెక్క కనడారాజ్యముయొక్క భీమాచట్టము ఏర్పరచినంతకంటె ఎక్కువ కఠినమైన పద్ధతిని "ఫుల్ నెట్ లెవల్ ప్రీమియము" పద్ధతి ననుసరించి చేయబడినది.

లెక్కలలో అవలంబబడిన మారకపురేటు డాలరుకు ఒక రూపాయు ౨౬ 1/4 సెంట్లు. (సారు)

సన్ లైఫు పట్టాదారులు సుమారు పదిలక్షలమందిగలరు.

౧౯౨౧నుండి అమలులోనున్న భీమాలలో రూ ౧,౨౨౬,౩౯,౦౦,౦౦౦ లు హెచ్చినవి.

అదేకాలమున ఆస్తిలో రూ ౧౧,౮౪,౦౦,౦౦౦ లు హెచ్చినవి.

౧౯౩౨ లో క్రొత్తభీమాలకై కంపెనీకి దరఖాస్తులు సరాసరి ప్రతిపనిదినములో రూ ౨౭,౯౯,౦౦౦ కంటె ఎక్కువగా వచ్చినవి.

౧౯౩౨ లో కంపెనీ పట్టాదారులకును అనుభవదారులకును పనిదినముప్రతిరోజు రూ ౯,౫౦,౦౦౦ లకంటె ఎక్కువగా చెల్లించెను.

దస్త్రాయులు కిస్తీలవల్ల వచ్చిన ఆదాయము యింత ఎక్కువ ఈ కంపెనీకి మరియేసంవత్సరములోనూడ రాలేదు.

పట్టాబుక్కులను చెల్లించివేయుటకుగాని తగ్గింపులకుగాని తగ్గించుటకుగాని యియ్యబడిన నగదు మొత్తము ఇదివరకే సంవత్సరములోనైనను వచ్చిన మొత్తముకంటె ఎక్కువగా నున్నది.

ఏకొకటితప్ప, ఇంతకుముందు సంవత్సరములన్నిటికన్న ఈసారి రద్దుపరచబడిన పట్టాలు యెక్కువగానున్నవి.

పట్టాలవల్ల వచ్చిన కంపెనీకి వచ్చిన వడ్డీకి ఉంచబడినదబ్బు మొత్తము అధికమైనది.

సన్ లైఫు అషూరెన్సు కంపెనీ ఆఫు కనడా

కనడాబిల్డింగు. హార్నబీరోడ్డు, బొంబాయి.

వివరములకై యీక్రింది విలాసమునకు వ్రాయుడు:—

ఏ. కె. హారిస్ చీఫు ఏజంటు,
౨౧౫౯ సుల్తాను స్ట్రీటు సికింద్రాబాదు.

పల్లెటూరి ప్రజల నివేదనము

మిర్యాలగూడెము

సహస్రావధాన

శ్రీముఖనామ సం॥ వైశాఖ శు॥ ౭ లు మంగళవారము సాయంకాలము యీగ్రామమున శివాలయమునందు భాషా నిలయ సభ్యుల ప్రోత్సాహముచేత హైదరాబాదు వాస్తవ్యులును సహస్రావధాన అద్వితీయ, శతసహస్రావధాన చతురానన బిరుదాంకితులును నగు బ్రహ్మశ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే సహస్రావధానము జరుపబడినది. సభ్యులచే నొసంగబడిన నాలుగువేల ప్రశ్నలకు శ్రీ శాస్త్రిగారు తమ అనర్గళ ధారా ధారణాశక్తులతో ఉత్తరములనొసంగి సభ్యుల నత్యానంద వారిధి నోలలాడించిరి. శ్రీ శాస్త్రిగారికి నల్లగొండ సభ్యులచే నొసంగబడిన సహస్రావధాన చతురానన బిరుదము, సార్థకమని ధృవపరచుచున్నాము. ఆంధ్రదేశమున యిట్టి పాండిత్యశాలులు అనేకులు ప్రబలుదురుగాక, యని సభ్యుల అభిలాష. సభానంతరము శ్రీశాస్త్రిగారికి బ్రహ్మశ్రీ వారణాసి సుబ్రహ్మణ్యంగారున్ను శ్రీయుత కుముదగోటి సోమశేఖరంగారున్ను సమర్పించిన పద్యములు యిందు పొందుపరచుచున్నాము.

సీ. కవితా లతాంగిని. గల్పించి సాహిత్య
 లీలలఁ దేల్చెనా, లేక తాని
ఆంధ్రవాఙ్మయకళా, వ్యాపారిణిం జేసె
 నయధురీణుండు న, న్నయ్యభట్టు
శతపధావధాన, సౌభాగ్యము లిడిం చె
 పాండితీవారాశి, భట్టుమూర్తి
గీ. పూతవాల్మీకి నన్నయ, మూర్తికవుల
 జూచెదెదను లోపమ్ము, నేఁడు జూప
 జాలినావు సుబ్రహ్మణ్య, శాస్త్రిజాపి
 పద్మభవభావరంజన, వాగ్విభూతి.

మ. అమితాశ్చర్యముగా మనీషిపురమం దాభోగవాగ్వైభవ
 క్రమమేపార సభకా రసాలువినం, గానిసహస్రావధా
 నము గావించితివార్య సన్నుతవి. న శ్రీమహాభారతి
 గమనా శ్రీయుత యజ్ఞసూత్రపుల సుబ్రహ్మణ్యవాగ్భూషణా.

రెసిడెన్సీ వచ్చినందుకు సంతోషము

మే ౧౯ వ తేదీనాడు మహబూబునగరులో ఆత్మాప్ మూట, బి. ఏ. ఎల్ ఎల్. బి. వకీలుగారి అధ్యక్షత క్రింద నొక బహిరంగసభ జరిగెను. పండిత నారాయణరావు వకీలుగారు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి పటమునకు పూలమాలవేయగా, స్థానిక కవులు కొందరు ప్రశంసాపద్యముల జదివిరి. తరువాత న్యాయాధికారములను నిజాం ప్రభువుగారి కిచ్చినందుకు సంతోషము తెల్పుచు నొక తీర్మానము ప్రతిపాదింపబడెను. అనేక జాహావంశముపకు బ్రిటిషువారికిగల మైత్రినిగూర్చి అనేకులు ఉపన్యసించిరి. చేయబడిన తీర్మానముయొక్క ఒక ప్రతి రెసిడెంటు గారికు సెక్రెటరీకి తంతిద్వారా తెలియజేయబడెను.

నిషిద్ధ గ్రంథముల దెప్పించిన నేరం

పర్భణిలో పుస్తకములమ్ము మొహమ్మదు కాయజ్ ఖాన్ మిత్రదాస్ కంపెనీవారు బొంబాయికి కొన్ని పుస్తకముల కై వ్రాసియుండిరి. మే ౧౭ వ తేది పార్సిలువచ్చెను. విప్పి చూడగా అందులో ప్రభుత్వమువారు నిషేధించిన "శివాజీ కప ద్యాక్" అను పుస్తకముండెను. పోలీసుశాఖ వారు సదరు పబ్లిషర్లను నెలకు ౧౯ వ తేదీ ఉద్యోగములో చేరి అకస్మాత్తుగా గస్తీ ౧౮ర ప్రకారము ఛార్జి శీటు పోలీసువారు ప్పుచెప్పిరి.

భూముల కై హత్య

రాయచూరులో రామన్న అను చాకలివాని శవము మే ౨౧ వ తేదీ శవపరీక్షకై సివిలు ఆస్పత్రికి తేబడెను. రామన్నకును అతని అన్నకును భూముల విషయమై తగాదా రాగా రామన్న చంపబడినట్లున్నది.

అధికారిమార్పు

రాయచూరు ట్రెయినింగు స్కూలు అసిస్టెంటు మాస్టరు కౌన్సిలింగు అనువారు మద్రాసు సెంట్రల్ స్టేషనుకు మార్చబడిన సందర్భమున వారికి గౌరవముగ సాగనంపులు జరిగెను.

హరిజనోద్ధరణ సభ

మిర్యాలగూడెము

(ఒక విలేఖరి)

౨౧-౫-౪౩ శుక్రవారం సాయంత్రము గం ౬ లకు మ. రా. ఎస్ గుప్త, (వకీలు) గారి అధ్యక్షత క్రింద హరిజన ప్రబోధను గురించి ఆ హరిజనమయిదానములో ఒక మహాసభ సమావేశమైనది. సభకు రమారమి ౧౫౦ మంది హరిజనులు వచ్చిరి. అధ్యక్షులు యీదిగువ వ్రాయబడిన విషయములను ౦ ని అన్నికమగను, అర్థవంతముగను, తేట తెల్లముగను, శాస్త్రయుక్తముగను, ఉపన్యసించిరి.

౧. వర్ణము అనగానేమి, అది యెట్లు యేర్పడెను?
౨. వర్ణము జన్మచేయేర్పడెనా లేక గుణకర్మముననుంచియా?
౩. అస్పృశ్యుడు యెవడు?
౪. పంచమజాతి అని పిలువబడువారు, అస్పృశ్యులు కారు. వీరు అస్పృశ్యులు అని శాస్త్రాధారము లేదు.
౫. హరిజనులు, మరియు వారి బాగోగులు గురించి వారి కర్తవ్యములు, వారి హక్కులు.
౬. ఈశ్వరుడు, అతని గుణములు, హరిజనులకు దేవాలయ ప్రవేశ హక్కుగలదు.

పైవిషయముల గురించి గుప్తగారు సుమారు ౨ గంటలు ఉపన్యసించిరి. మ. రా. హనుమయ్యగారు హరిజనుల బాగోగులనుగురించి ఈశ్వరోపాసనము గురించి సుమారొక గంట యుపన్యసించిరి. అటుపిమ్మట యీ దిగువ వ్రాయబడిన తీర్మానములు సభలో యేకగ్రీవముగా ఆమోదింపబడెను.

౧. హరిజనులు ఈక్రింది నియమముల పాటింపవలెను.
 [ఎ] ప్రతిదినం స్నానసంధ్యావందనము చేయుట.
 [బి] శౌచమును పాటించుట.
 [సి] తమ పిల్లలను పాఠశాలలకు అంపుట.
 [డి] మద్యపాన, మాంసాహారములను విసర్జించుట.

నోటు:— పై నియమములు పాటించగలందులకు హరిజనులకు ప్రభువారును సహాయపడుట.

౨. శ్రీమన్నారాయణుండు మహాత్మా గాంధిగారిని సర్వదా ఆరోగ్యముగ సౌఖ్యముగ నుంచుగాక!
౩. భారతదేశ క్షేమము మహాత్ముని పవిత్రసందేశముపై ఆధారపడియున్నది. ప్రపంచ క్షేమమును దానిపై ఆధారపడి యున్నది. సర్వకార్యదక్షుడు ఈశ్వరుడు మహాత్ముని ఉపవాసదీక్షను ఫలవంతముగా చేయుగాక!

నోటు.— యీనెల ౮ వ తేదీ అదివారము సాయంత్రము హరిజన ప్రబోధము గురించి సభ సదరు మైదానమునందు జరుపగలందులకు నిశ్చయింపబడెను. పిమ్మట సభ శాంతియుతముగను జయప్రదముగను ప్రార్థనతో ముగిసెను. సదరు సభలో వొరుగంటి అచ్చయ్య, లిఙ్గగిరి రాములు, ఈదస్వామిగార్లు, వలంటీయర్లుగ సహాయ్యపడిరి.

పాఠశాల వార్షికసభపై పోలీసు రిపోర్టు

జనులలో ఆందోళనము

వేలేరు

ఆర ౨౮ ఖుర్దాదు సన్ ౧౩౪౩ ఫ. నాటి గోలకొండ పత్రికలోని ప్రాథమిక పాఠశాల వేలేరు వార్షిక సభనుగూర్చి అలీజనాబు మొహమ్మదు ఆలీమోహిదీ సాహెబు తాలీమాతు మదద్గారు జిల్లాగారికి మడికొండ మునసిబ్ సాహెబు సదర్ మహాసుగారు విచారణ చేయగా వారు నన్ను పిలిపించి నాచేత కొన్ని సమాధానము లొసంగవలసినదని వాడించిరి. అందున్న విషయములివి.

1. వార్షికసభ యేయుటకు యనుమతిని పొందిరా? దీని ఉద్దేశ్యమేమి?

2. దీనికైన ఖర్చు పెట్టుకొనిరి. గాని తవమువారి నుండి ఎంతవరకు మంజూరు తీసికొనినదియు, గ్రామస్థులు చందా వేసినచో ఎంతెంత?

3. సభలో ఎవరెవరు పాల్గొని ఏయే యుపన్యాసము లొసంగిరి? విద్యార్థులలో ఎవరెవరి కేయే బహుమానము లొసంగిరి.

4. ఈసభకు రెడ్డి రాజహంసగారిచే అధ్యక్షులుగా నాహ్వానించుటకు కారణమేమి?

ఇందుకు నేనొసంగిన సమాధానములు:—

1. ఇట్టిసభలు మొహమ్మదు ఆలీమోహిదీ సాహెబు తాలీమాతుగారి గస్తీ నిషాన్ ౧౭ వ ౧౧ అమర్దాదు సన్ ౧౩౪౦ ఫ ప్రకారము ప్రతిసంవత్సరం వార్షిక పరీక్షానంతరం వారి తల్లిదండ్రుల నాహ్వానపరచి, వార్షిక నివేదిక చదివి, విద్యావిషయక ఉపన్యాసము లొసంగుట ఆచారమై యున్నది. అట్లే ఈ సంవత్సరం కూడ చేసితిమి. పాఠశాలాభివృద్ధి, విద్యాభివృద్ధియే ఈ సభ యొక్క ముఖ్యోద్దేశముగాని వేరువిషయమేమియు లేదని మునసిబ్ సాహెబుగారు తెలిసికొనిరి.

2. పాఠశాలలో పాధ్యాయులే ఇట్టి వ్యయముల భరించిరి కాని దొరతనమువారినుండియేగాని లేక పురజనుల నుండియేగాని ఏవిధమైన ద్రవ్యసహాయమును పొందలేదు.

3. పురజనులు, విద్యార్థులును సభలో పాల్గొనిరి. ౨౮-౭-౧౩౪౩ ఫ. నాటి గోలకొండ పత్రికలో ప్రకటించిన సభలో ఎవరెవరు ఏయే యుపన్యాసము లొసంగినదియు విశదంబగు. చిరవిద్యార్థులకును, ఆటలలో గెలుపొందినవారికి రజత పతకములు, పెన్సిళ్లు, కాపీలు, పెన్నులు మున్నగునవి బహుమానము లొసంగబడినవి.

4. మా గ్రామములో రాజకీయోద్యోగము లేకుండ కేవలము ధనిక శ్రీయుత చౌదరి రాజహంస గారు, వతందారుగను పురజనులలో పలుకుబడిగా నుండుటచేతను విద్యాభిమానిగను మాకు తోడ్పడుటచే వారినధ్యక్షులుగా నాహ్వానించితిమి, గత సభకు కూడా కోరిక ప్రకారము వారే అధ్యక్షత వహించిరి. గ్రామాధికారులతోను పురజనులతోను ఐకమత్యముగా నుండుట మా ఉపాధ్యాయుల కర్తవ్యముగదా.

సభలో పైఅధ్యక్షులే గాని లేక మరెవ్వరే గాని రాజకీయ విషయములైనను, మత విషయములైనను చర్చించలేదు. ఇప్పుడేగాదు మరెప్పుడైనను పాఠశాలలలో అట్టి చర్చలు జరుగవని మునసిబ్ సాహెబుగారు తెలిసికొనిరి, ఈవిషయమునమా పైఅధికారులు అలీజనాబు మొహమ్మదు సాహెబుగారు వ నాజరు సాహెబుగారు ఇట్టివిషయముల జరుగకుండ ఒక కన్నువేసి యుంచి ఎంతయో శ్రద్ధ గైకొనుచున్నారు. కేవలము విద్యావిషయక ఉపన్యాసములు దక్క మరే యితర విషయమును చెప్పలేదు. దొరతనమువారి నుండి మేమింత వేతనము పొందుచు, వారికే యిష్టములేని కార్యము మేము చేయబోవుదుమా? పోలీసు శాఖవారు చేసిన రిపోర్టువలన పై అధ్యక్షులకును పురజనులకును ఆందోళనము కలుగుచున్నది. ఇక మున్ముందు మేము చేయు ఉద్యమము కొనసాగునో లేదో యను సందేహము మమ్ము కలుగుచున్నది. కనుక పోలీసువారు తామేయుద్దేశమున రిపోర్టు చేసియుండిరో అట్టి యుద్దేశమును మాని యికముందు వార్షిక సభకు మాకెంతయు సహాయభూతులై ఈ విషయమున పురజనులకు ఉత్సాహవంతులుగ నొనర్చి వారి మనంబుల విద్యాబీజంబుల నాటి మమ్ము కృతార్థుల జేయ ప్రార్థన.

ఇట్లు

పాఠశాలోపాధ్యాయుఁడు.

ప్రకటన

మా పత్రికకు క్రింద తెలిపిన స్థలములలో విలేఖరులు కావలెను:—

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	అమరచింత
కరీంనగరము	వనపర్తి
మెదకు	కొల్లాపురము

వివరములకు వ్రాసి కనుగొనుడు.

సంపాదకుడు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ జ్యేష్ఠ శు॥ ౭
బుధవారము

దీక్షావిసర్జనము

గాంధి మహాత్ముని ఋషిభావము లోకమున కంతయు వ్యక్తమైనది. ఇరువది యొక్క రోజుల ఉపవాస దీక్షను ప్రారంభించుటకు ముందే మహాత్ముడు తన ప్రాణమునకు క్షతి ఉగ్రవముగాని ప్రస్తుతోపవాసమువలన కలుగదనియు, ప్రాణము వదలు కోరిక తనకు లేదనియు, హరిజనసేవకే జీవింపదలచితిననియు చెప్పియుండెను. చెప్పినమాట జరిగితీరినది. మహాత్ముడు ఉపవాస దీక్షనంతయు సక్రమముగ [illegible] దేదీప్యమానుడై యున్నాడు. ఋషులకేకదా చెప్పినమాట చెల్లునది.

"ఋషీణాం పునరాద్యానాం
వాచమర్థో నుధావతి."

గాంధి మహాత్ముడు మే ౨౯ సోమవారమునాడు మధ్యాహ్నము ౧౨-౨౫ గం. ౨౩ని॥ లకు శ్రీమతి కస్తూరీబాయి సిద్ధముచేసిన కమలాఫలరసము గ్రోలి దీక్షను విసర్జించెను. దీక్షావిసర్జనమునకు ముందు హిందూ పవిత్ర గ్రంథములనుండియు, మహమ్మదీయ పవిత్ర గ్రంథముల నుండియు, క్రైస్తవ ప్రార్థనా గ్రంథములనుండియు, జొరాస్ట్రియను పవిత్ర గ్రంథములనుండియు ప్రార్థనలు చదువబడెను. ప్రపంచ కల్యాణమునకై [illegible] మహాత్ముని [illegible] వివిధమత గ్రంథములు [illegible] ప్రార్థనలతో ముగియుట యుక్తియుక్తముగానున్నది. పోయిన సెప్టెంబరు [illegible] ముందు జోగి అనే [illegible] లేకున్నను యిపుడు హరి[illegible] మహాత్మునియెదుట [illegible] నివారణయు హరి[illegible] ప్రతిఫలము [illegible]

బాహ్య మఖిలంపటములై స్థూలేంద్రియములకు ప్రత్యక్షమైనట్టి విషయములను లేదా హేతువాదముచే అనుమాన గోచరములగు విషయములను మాత్రమే విశ్వసించు నీకాలపు ప్రపంచమునకు మహాత్ముని ఉపవాస ప్రతివిజయము ఆశ్చర్యము గొల్పకమానదు. ఉపవాస ప్రారంభసమయమున ప్రపంచమంతయు మహాత్ముని ప్రాణముల విషయమున ఆశను వదలియుండెను. భారతదేశమందైనను అనేకుల హృదయములు సంశయాత్మకములైయుండెను. మహాత్ముని జైలునుండి విడుదలచేయుటకు ప్రభుత్వమువారు గావించిన నిశ్చయము కూడ వారి ప్రాణవిషయమున సంశయముచేతనే నైయుండవచ్చును. గాంధిగారివయస్సులో అందరి శంకలను నిరర్థ్యముచేసినదో యనునట్లు ౨౧ రోజులు జలపానముతో మాత్రము ప్రాణము నిల్పియుండుట ఆశ్చర్యము గలిగింపకుండునా?

మనస్సునునది ఎట్టిపదార్థమో ఈ జరిగిన దానినిబట్టి గ్రహింపవచ్చును. ఆమనస్సునుస్వాధీనమందుంచుకొనినందుచేతనే మహాత్ముడు ఈవిధముగ జయింపగల్గినాడు. డాక్టరు అన్సారిగారు చెప్పినట్లు గాంధిగారి విషయమున వైద్యులు భౌతికలక్షణ పరిశీలనముతో తృప్తిపడుటకు వీలులేదు. మానసికతత్వ విజ్ఞానముగాని వారి విషయమున రహస్యమును తెలుపజాలదు. ఉపవాసముచే శోషితమైన అన్నశక్తితోను మనశ్శక్తితోను మహాత్ముడు ముందేమి చేయవలసియున్నదో వారికి భగవదాజ్ఞ ఇంకనురానట్లున్నదని వారే ఉపవాసవిసర్జనమునకుముందు పత్రికలకిచ్చిన ప్రకటనమువలన తెల్పినారు. అయితే ఆ ఆజ్ఞ యిచ్చినపుడు భగవంతుడు దాని ననుసరించుటకు తగిన శక్తిని కూడ యీయగలడని మహాత్ముడు దృఢముగ నమ్ముచున్నాడు. కావున మహాత్ముడిపుడు పూనబోవు కార్యము ఉజ్జ్వలముగ నెరవేరగలదని మనము నమ్మవచ్చును.

ఈలోపల హిందువులందరును హరిజనోద్ధరణోద్యమమును పట్టుదలతో సాధించుచుండవలెను. గాంధిగారి ఉపవాస సమయమున దేశమందంతటను హరిజనులకు దేవాలయ ప్రవేశములు మొదలగు సౌకర్యములు ఒనగూర్చబడుచునే యుండెను. ఈ ఉద్యమము పోయిన సెప్టెంబరు ఉపవాసమప్పుడు అతి దురుకుగా ప్రారంభమయ్యెను. ఇపుడట్టి దురుకు లేకపోయినను ఉద్యమము మెల్లగా తెలియకయే వ్యాపించుచున్నది. ప్రజాహితోద్యమములకు కఠినమైననిర్బంధములుగల యీ సంస్థానములో కూడ హరిజనోద్యమ విషయమున చాల అనుకూల్యమున్నట్లు వివిధ గ్రామవార్తల వలన విదితమగుచున్నది.

బ్రిటిషిండియాయైననేమి, స్వదేశ సంస్థానమైననేమి, అస్పృశ్యత యనునది నాగరిక జీవితమునకు కళంకము వంటిది. కనుక దానిని నిర్మూలించుటకు సంకుచిత రాష్ట్రీయభావమును విడిచి అందరును ఏకమత్యముతో పనిచేయుట మంచిది. మహాత్ముని హరిజనోద్ధరణ సందేశము, తీగెలెం తంటిమూలమునంబోలె, దేశముయొక్క మూలమూలల వ్యాపించుచున్న యిపుడు న్యాయముగా అనుకూలమగుచున్న పరిస్థితుల నవకాశము గైకొని స్థానికహరిజన సేవకసమితివారు ద్విగుణీకృతోత్సాహులై పనిచేయవచ్చును.

స్థానిక వార్తలు

ఖ్వాజా హసనుగారికి అలవెన్సు

మహోన్నతశ్రీ నిజాము ప్రభుత్వమువారు ఖ్వాజాహసన్ నిజామి గారికి నెలకు రు ౨౦౦ ల అలవెన్సును మంజూరు చేసినారు.

మొదట సభ తరువాత గలభా

గత శుక్రవారమునాడు సికంద్రాబాదులో సాయంత్రము లాలా దేవాలయమందు హరినామ భూషణము గారి అధ్యక్షత్వమున జరిగిన సభలో ఉమామహేశ్వర శాస్త్రిగారు హరిజనులు చండాలురనిరట. అంతట హరిజనులు మేము హిందూ క్షత్రియులమని కేకలు వేసిరట. తరువాత గలభా ఆయెను.

సర్కారు డాక్టరు సర్టిఫికేట్లు అవసరము

బ్రిటిషు యిండియానుండి హైదరాబాదు పోవు అనేక యాత్రికులకు ప్రైవేటు డాక్టర్లు యిచ్చిన సర్టిఫికేట్లు మాత్రమే ఉన్నందున పాసు ఇవ్వబడలేదు గనుక, సాధికారారోగ్య వైద్యాధికారివద్దగాని, మరియే సర్కారు వైద్యునివద్దగాని టీకాలను వేయించుకొన్నట్లు సర్టిఫికేట్లు తీసికొనవచ్చునని ఇరాక ఆరోగ్యోద్యోగులు ఒప్పుకొందురని సర్కారు వార్తాశాఖ డైరెక్టరుగారు తెల్పుచున్నారు.

"గస్తీ నిషాన్ ౫౩ యొక్క వివరణము"

మహోన్నతశ్రీ మత ప్రభుత్వమువారు గస్తీ నిషాన్ ౫౩ యొక్క వివరణమును ఇటీవల జరీదాలో ప్రకటించినారు. ఈవివరణమును గురించిన వార్తను "అసోసియేటెడ్ ప్రెస్సు" వారు బయటి పత్రికలందు ప్రకటించినారు. కాని దానిలో వివరణమునుగూర్చి తప్పుటభిప్రాయముకలిగి పలువురు వ్రాసినారు. నిజము గానట్టి పొరపాటునకు కారణము కలదు. యథార్థమేమనగా, గస్తీనిషాన్ ౫౩ లో ఈ వివరణము వలన ఏర్పాటును కలుగలేదు. గస్తీ యెప్పటివలెనే యున్నది. వివరణము వలన తేలిన సంగతులేవనగా, (౧) ఆ గస్తీకి అవసరము కలదనుట (౨) ఉపన్యాసముల సభలు, [illegible] అవసరమేయనుట (౩) రాజకీయ పక్షలనగా నేట్టివో వివరించుట (౪) రాజకీయేతరములగు సభలను ఆటంకములు కలిగించవలదని క్రింది యధికారులకు [illegible] అని తెలుపుట.

కనుక బహిరంగసభల కన్నిటి విషయములోను గస్తీ ప్రకారము ౧౦ దినములకు ముందు జిల్లాలో అవ్వల్ తాలూకుదారుసాహెబుకు, నగరములో కొత్వాలు బహదరుగారికి, ప్రాతినిధ్యకముగా తెలుపవలసిన నిర్బంధము ఉన్నదియున్నది. [illegible] తెలుగుభాషాంతరము లఘుపుస్తక రూపమున అచ్చువేయనైనది. దీని వెల ఒక్కొక్కటి ౧ పైసా. మావద్ద దొరకగలదు: కేంద్రసంఘ కార్యదర్శులు.

హరిజన సేవక సమితి కార్యములు

హైదరాబాదు హరిజన సేవకసమితి కార్యదర్శియగు బత్తిని గోపాలరావుగారు [illegible] గుల్బర్గాకు పోయి అక్కడ అనేక పల్లెలలో సంచారముచేసిరి. ప్రతి పల్లెలోను అస్పృశ్యతా నిర్మూలన విషయమున అగ్రవర్ణులతోను సవర్ణులతోను కలిసి మాటాడిరి. మానుపురోజుల సంచారములో జిల్లాలో సమితిశాఖలు మూడుశాఖలు ఏర్పడగల్గిరి. గుల్బర్గాలో హరిజనుల కొరకు పాఠశాలను స్థాపించిరి. ఆపాఠశాలను గుల్బర్గా జాగీరదారు మానికరావుగారిపుడు నడిపించుచున్నారు. బత్తిని రావుగారికి తోడ్పడిన ఈ జిల్లావారు అందరికిని సమితివారు కృతజ్ఞులు.

ఉలేమాలతో ముచ్చట

గత బుధవారము ౧౭ వ తేదినాడు [illegible] సంఘమునకు అధ్యక్షుడైన నవాబు బహదర్ యార్జంగ్ గారింట కొందరు మౌల్వీలతో ముచ్చట జరిగెను. అందులో ముఖ్యముగ విద్యావిధానమున [illegible] కొన్ని భాగములను [illegible] నవాబుగారు సూచించిరి

వర్తకసంఘ మంతరించుట

తిప్పర్తి

ఇచట సుమారు నాలుగు సంవత్సరముల క్రిందట వర్తకసంఘ మేర్పడి తడాది సక్రమ పద్ధతులపై నడుపబడి వర్తకులలో సంచలనము కలిగించి చుట్టుపట్టు గ్రామాదులకు మార్గదర్శక మైయుండెను. కాని దాదాపు ఒక సంవత్సరమునుండి వర్తకులయందు ఆవేశించిన పురోభివృద్ధిమార్గము, సన్నగిల్లి పోయినది. ఈసంఘపక్షముననే భజనసమాజము భాషానిలయము కూడ యేర్పడియుండెను. సమాజ పక్షమున భజనగాని భగవత్కీర్తనగాని జరుగుటయేలేదు. సమాజమునకై యేర్పడిన అర్మోనియం, తప్లా మొదలగు పరికరములు భిన్నాభిన్నములైనవి. భాషానిలయము పూర్వమున్న యింటినుండి తీసి ఎచ్చట పెట్టబడినదో అసంగతి గ్రామవాసులకే కొందరకు బొత్తిగా తెలియదు. ఈసంస్థల కన్నిటికి మూలకందమగు వర్తకసంఘమే మఖిలో పుట్టి మఖిలో మాడి నట్లయినప్పుడు భాషానిలయవిషయమున వేరే చెప్ప నవసరముండదు. మన రాష్ట్రమందలి ప్రజాహిత సంస్థలన్నియు ఈవిధముగనే అల్పకాలములో సమాప్తి జెందుటచేత సామాన్యప్రజలకు పునరుద్ధరణాభిమానము జనించుట గాని ప్రయత్నము కల్గుటగాని దుర్లభమ్మగుచుండె. ఈవిషయమున స్థానికసంఘ ప్రముఖులు ఆలోచించి ఈ సంస్థలను పునరుద్ధరించి మానవ కల్యాణమునకు మార్గదర్శు లయ్యెదరని ప్రార్థన. ఈవిషయమున మ. రా. కేంద్రసంఘ కార్యదర్శిగారు గ్రామస్థులను తగు సలహానడిగి ప్రోత్సాహ పరతురు గాకయని వేడుచున్నాను.

(ఒకరు)

దుర్భాషలాడిన అమీను విచారణ

గాలిపల్లి

(విలేఖరి)

ఇచ్చటి పోలీసు అమీనుగారు కొందరు వ్యక్తులను దుర్భాషలాడిరనియు, ఆ విషయమున పై అధికారుల వద్దకు షికాయతు జరిగినందున, డిప్టి సాహెబుగారువచ్చి విచారించినమీదట షికాయతు నిజమేనని తేలినదనియు, ఈ విషయముపై యధికారుల విచారణము నడుచున్న దనియు, కొలదిదినములలో పర్యవసానము తేలగలదనియు తెలియవచ్చినది.

ప్రభుత్వాజ్ఞోల్లంఘనములు

ఖమ్మము మున్సిఫి

(ఒకవిలేఖరి)

౧.

పైరా ప్రాతిష్ఠ అనుచోట ప్రభుత్వమువారి గష్తీనిషాన్ ౫ సన్ ౧౩౪౬ ఫసలీకి విరుద్ధముగా మత సంబంధమైన ఊరేగింపు జరిగించినారని కృష్ణమూర్తి వగైరాలపైన పెట్టబడిన చాలాను మొకద్దమా ఖమ్మము మున్సిఫీలో విచారణయందున్నది. గత ౧౨ తేదివాటి పేషీమాత ౨౫ తేది పేషీ వేస్పడినది. సాక్ష్యము యింకను ఆరంభము కాలేదు. జాబితా ఫౌజ్దారీ దఫా ౪౦౦ ప్రకారము ముల్జిము (నిందితు) లకు అసాలతన్ (స్వయముగా) హాజరుకావలసిన అవసరము లేకుండ ఆదాలతువారు ఆజయిచ్చినారు. నిందితుల పక్షమున పండిత వేమగంటి రామకృష్ణారావు వకీలుగారు మిగుల శ్రద్ధతోను అభిమానముతోను పనిచేయుచున్నారు.

౨.

ముష్టికుంట్ల గ్రామములో యాజ్ఞవల్క్య మహర్షియుని పటమును ఊరేగించి ఆ మహర్షి యొక్క జయంత్యుత్సవమును జరుపుటలో గష్తీనిషాన్ ౫ సన్ ౧౩౪౬ ఫ. కి విరుద్ధముగా సంచరించినారని శ్రీయుత పద్మనాభశాస్త్రి వకీలుగారి పైన మరికొందరి పైనను ఖమ్మము మున్సిఫీలో చాలానుపేషు అయియుండెను. దీనిలో, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుగారి యొక్కయు, వలసిన సాక్షుల యొక్కయు వాఙ్మూలములు తీసికొనబడినవి. రాబోవు పేషీ బహుశ౯రకు ౨౧ తేదినాడు నిర్ణయించబడినది. ఈ మొకద్దమాలో కూడ పండిత వేమగంటి రామకృష్ణారావుగారే వకీలుగా నిందితుల పక్షమున పనిచేయుచున్నారు. నిందితులు స్వయముగా హాజరుకావలసిన పనిలేదనియు వకీలుద్వారా పైరవి చేయవచ్చుననియు న్యాయాధిపతిగారు ఆజ్ఞ యిచ్చియున్నారు.

మధిర మున్సిఫీ

౩.

చన్నూరు గ్రామములో రామభజన చేయు విషయములో ప్రభుత్వమువారి గష్తీనిషాన్ ౫ సన్ ౧౩౪౬ ఫసలీని ఉల్లంఘించినారని కొందరిపైన మధిర మున్సిఫీలో చాలాను దాఖలు అయియుండెను. దీనిలో పోలీసు పక్షమున కావలసిన సాక్ష్యము పూర్తి అయిన పిమ్మట ఫర్దజురుం (నేరస్థాపన) ఆయినది. ప్రభుత్వ సాక్ష్యులపైన రెండవసారి జరహా చేయుటకై ౨౭ తేదీ ౧౧ మార్చి ఫసలి పేషీ పేర్పాటు అయినది.

పైనచెప్పిన మూడు మొకద్దమాలును నిజాం రాష్ట్రీయ హుస్నుల (కాబారాత్) యొక్క దఫా ౧౨౭ క్రింద నిందితులపైన ఆరోపించబడినవి. దీని సారాంశము ప్రభుత్వము వారు క్రమముగా ప్రచురించిన ఆజ్ఞ నుల్లంఘించుట: ఈ నేరమునకు శిక్ష జుర్మానాల వరకు.

ఆంధ్ర జన కేంద్ర సంఘము పక్షమున ఇంతకుముందు శ్రీయుత ఉన్నవ వెంకటరామయ్యగారు ప్రచారకులుగా ఆంధ్ర జిల్లాలలో పనిచేయుచుండిరి. ఈ ప్రచారక కార్యము ఇకముందు (శ్వబ్బ కుకి ౧ నుండి) నిర్వర్తించుటకై శ్రీయుత వెంకటేశ్వరరావుగారు నియోగింపబడి యున్నారు. కనుక అందరకును తెలియుటకై ఈసంగతి ప్రకటింపబడినది.

శ్రీయుత వెంకటేశ్వరరావుగారికద్ది కేంద్రసంఘ ప్రమదములన్నియు కోరకగలవు.

౨౦ తేది ౧౩౪౬ ఫ: మురికరము ప్రతాపరెడ్డి
మాడపాటి హనుమంతరావు
కార్యదర్శులు.

పెద్ద గుండవెల్లి

(ఒక విలేఖరి)

కాలస్థితి

దినదినము యెండ లభివృద్ధి గాంచుచున్నది. తోటపంటలు యిల్లు చేరకొనుచున్నవి. సర్కారుదాని కిస్తులకు పరిపడవు. ధాన్యమునకు ధరలేదు. రైతు ఋణమునకు విముక్తి లేదు, పశువులకు మేతలేదు. ప్రజలు నానా కష్టములతో తమ జీవితమును గడపుచున్నారు. ఇట్టి సమయమున మ. ఘ. శ. శ్రీ ప్రభువుగారు బరాయింద వుంచినరకం డివిజన్ సాహెబ్ గారు వసూలు కొరకై వకీలు పట్వారీల కాజ్ఞ దయచేసి యున్నారు. ఇట్టి కష్ట సమయమున మాఫీ యిచ్చిన రైతులు నాలమేలు కలుగగలదు.

దేవాలయము

పూర్వులచే నిర్మింపబడిన యాలయము మరమ్మతి వగైరా ౧౩౪౬ సంవత్సరమున కొత్త్వాలు రాఘవరెడ్డిగారు బాగుచేయించ మనసుపడిరి. కాని పూనిన కార్యము నెగ్గదయ్యెను. మరిరెండు వత్సరములకు పైకప్పులు ముందరంజ చేసికొని వాయిదా చల్లబడిరి. తరువాత మూడు సంవత్సరములకు మతాభిమానులగు మ. రా. నర్సింహరావు వ పెదరాఘవరెడ్డి మాలిగారలు విరాళములు ప్రోగుచేసి ధర్మశాలనొకటి అంజ చేయు మంటపము కట్టించ దలపడిరి. ఇప్పటికైనను సహాయము రాలేదు.

జమాబందీలు

తహస్సీలు జమాబంది అయినది. నాలం రోజులనుండి డివిజన్ జమాబంది జరుగుచున్నది. సాహెబ్ గారు బరాయింద రకం వసూలుకొరకు నోటీసు యిచ్చుచున్నారు. వీరి స్థావరం మైలు దూరమున దుంపలపల్లి గ్రామమున నున్నది.

వ్రత సమారాధన

మ. రా. రాజరెడ్డి మాలిగారు సత్యనారాయణ వ్రతమాచరించి నూరు జనులకు అన్న భోజనం చేయించిరి.

బాలికల ఉన్నతపాఠశాల

నాంపల్లి.

(౧) యమ్పోరేషన్ ప్రదర్శనము

దెంగు రోజు నా పెద్ద లగు శ్రీయుత నరసింహాయ్య గారు భార్య మహమ్మదు సహిత మగా పాఠశాలకు విచ్చేసి అద్భుతమైన చిత్రములను జూపి బాలికలను ఆశ్చర్య చకితలనుగా జేసిరి. వారు జూపిన వినోదములలో ముఖ్యమైన వ్రాయబడిన అంశములను పిల్లవానితో చెప్పించుట. పిల్లవానికన్నుల గుడ్డకట్టి వేరొకక్క ద్రాయింపజెట్టి కొద్దిసేపైన వ్రాయబడినది మోసుట కొంతయు నవకాశము లేకున్నను సరిగా పిల్లవాడు చెప్పగలుగుట, ఆశ్చర్యకర్తవ్యముగా నుండెను. నగలు, పూలపొట్లములు, పెండిని క్కు...

మిఠాయి మున్నగునవి ఖాదీవిద్యాలయమునుండి తీయగలుగుట. ఇటివే మరికొన్ని అత్యావశ్యకమైన పనుల నొనర్చిరి. బాలికలు చందాచేసుకొని శ్రీవారిని యథోచితముగా సన్మానించిరి.

(౨) వార్షిక పరీక్షలు

మెట్రిక్ క్రింది తరగతులన్నిటియొక్క వార్షిక పరీక్షలు సక్రమముగా జరిగినవి. పరీక్షాధికారులు, అధ్యక్షురాలు ముఖ్యముగల కొగితములు బాలికలు కిచ్చుచుండిరి. ఫలితములు తృప్తికరముగానే యుండెను. బాలికలకు మిఠాయి పంచి పెట్టబడెను.

(౩) వేసవి సెలవులు

౧౭ మే నుండి ౬ జూన్ వరకు పాఠశాల మూయబడినది. వేసవికాలములో కొంతకాలము పాఠశాల మూయవలసి వచ్చుటచే దసరాసెలవులు కొంతవరకు తగ్గింపబడినవి.

(౪) సాంకేతికవిద్యల ఏర్పాటు

ఈ సంవత్సరమువచ్చిన విద్యార్థినులకు, ఏతత్ స్త్రీల కొరకు కుట్టుపనులు, గ్రామఫోను, సంగీతము, పత్రికా వ్యవహారము మున్నగునవి నేర్పుటకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడినవి. హైదరాబాదువారలు కొందరు శ్రీయుతులు ముఖ్యముగా సుబ్బారావు, శేషగిరిరావుగార్ల ద్వారా నెలకు ౫౦ రూపాయిల నామమాత్రమైన బాడుగకు లభించినవి. స్త్రీవిద్యాభిమానులగు నిరుపమ మహారాజు లీవిషయమున పాఠశాల కార్యనిర్వాహకులకు కృతజ్ఞతాబద్ధులుగా నొనర్చిరి. శ్రీయుత నారాయణరావుగారు (ప్రధానోపాధ్యాయులు) ఈ యేర్పాటునందు ప్రత్యేకముగా శ్రద్ధవహించి వైపు, ప్రాస్వ లేఖనమును నేర్పుచున్నారు.

(౫) విహారములు

సెలవులు ఆరంభమైన తోడనే పాఠశాల విద్యార్థినులను, ఉపాధ్యాయవర్గమును మోటారులారీలలో శీతారాంబాగు, గోల్కొండకోట, గండిపేటచెరువు, హిమాయత్ సాగరు, వ్యవసాయకేంద్రస్థానము, క్షీరశాల, కిషన్‌బాగు మున్నగు స్థలములకు వెళ్లిచూచిరి. వ్యవసాయ స్థానమున శ్రీయుత ఆర్. కే. భీడేగారు వీరికి తమగృహమందు విశ్రాంతికని కొనుటకై ప్రత్యేకమైన ఏర్పాట్లుచేసి, ఉపహారములు, చల్లని పానీయములనొసంగిరి. అత్యంతశ్రద్ధతోను, అభిమానముతోను వీరొనర్చిన ఏర్పాట్లకు పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞులు.

(౬) వనభోజనము

గత శుక్రవారమునాడు ఇచ్చటినుండి సుమారు ౨౦ మైళ్లు దూరమునందున్న తారామతిపేటకు శ్రీమతి పాకీం రత్నమ్మగారి ఆహ్వానముపైన వెళ్లిరి. అచ్చట వారి పొలములో రత్నమ్మగారు దివ్యమైన ఏర్పాట్లు గావించిరి. అత్యంత భక్తిశ్రద్ధలతో విశిష్టమైన పిండివంటలను తయారుచేయించి వీరికందరకు ఆతిథ్య సన్మానమొనర్చి వారి ప్రశంసకు పాత్రులైరి. వారి పేటకు కార్యనిర్వాహకులును, స్త్రీవిద్యాభిమానులునునగు శ్రీయుత బొజ్జం నరసింహులుగారును, రత్నమ్మగారి కొమారులగు శివరాజయ్యగారును ఆనాడు బాలికల వినోదమునకు, భోజనాది సౌకర్యములకు చేసిన పరిశ్రమ వర్ణనాతీతమై యుండెను. వీరికి పాఠశాల పక్షమున వందనములు.

(౭) గ్రంథదానము

శ్రీయుత నాంపల్లి కొండ్రెకోటచలపతిగారు తమవదినెయగు కే. కే. రాజమ్మగారి స్మరణార్థము రెండువందల రూపాయిల వెలగల గ్రంథములను ప్రత్యేకము నొక అల్మారీ సహితముగా పాఠశాల కొసగిరి. గ్రంథములు పాఠశాల గ్రంథాలయములో లేని లోపమును తీర్చెను. వీరిచ్చిన గ్రంథములు చాల ముఖ్యమైనవి. వీనిలో ఉత్తమమైనవెన్నియో కలవు. పాఠశాలకు కావలసిన గ్రంథములు చాల గలవు. వీరి ఔదార్యము, స్త్రీవిద్యాభిమానమును ప్రశంసాపాత్రమైనది. శ్రీ వర్మగారికి మా వందనములు నర్పించుచున్నాము. ఇట్టి విద్యాదాతలు మాకెందరో కావలెను. వావిళ్ల వేంకటేశ్వర్లుగారు, మానుగంటి లక్ష్మీనరసింహారావు బి. ఏ. బి. ఎల్. ఎల్ టి. గారు తమ గ్రంథములనంపి తోడ్పడిరి. వీరి కందరకు మా వందనములు.

కొన్ని చందాదారులు

(౧)	శ్రీయుత	కొండ్రెకోటచలపతిగారు హైదరాబాదు వెలంకి		౫౦
(౨)	,,	గుండెప్పసరబ్బయ్యగారు	,,	౫
		బి. ఏ., బి. ఇ. డి., రాయచూరు		
(౩)	,,	కే. వెంకటస్వామిగారు	,,	౧
(౪)	,,	మిద్దెల రామలింగయ్యగారు	,,	౧
(౫)	,,	తంగవేలు మొదలియారుగారు	,,	౧
		అకస్త్రపట్నము		
(౬)	,,	తాతాచార్యులుగారు	,,	౧
(౭)	,,	తాటిపర్తి రామచంద్రరావుగారు	,,	౨
(౮)	,,	పి. వి. సుబ్బారావుగారు	,,	౧

వీరికి మా వందనములు.

తారామతిపేట విహారము

మరికొన్ని వివరములు

గత ౧౯_౫_౩౩ వ తేదీన ఉన్నత బాలికా పాఠశాల బాలికలు సుమారు ౪౦ మంది మాయూరిలో దాదాపు ౨౦౦ ఎకరముల పట్టాదారులగు శ్రీ శంకర గంగయ్యగారి ఆహ్వానమునైన స్వయాన పెద్దలతో మోటారు లారీపైన పగలు ఒంటిగంటకు సచివాని బాయికడకు తారామతిపేటకు మిక్కిలి కోలాహలముగ సంతోషముగా వచ్చిరి.

శ్రీ శంకర గంగయ్య ఆతిథ్య సన్మానము షడ్రసోపేతమైన విందు నారగించిన తరువాత చెట్లపైన ఉయ్యాలల ఆటపాటలతో వేడుకగా కాలము గడిపిరి. తరువాత ఏకోనారాయణవ్రతము శంకరు గంగయ్యగారు జరిపిరి. మంగళహారతిపాటలు పుష్పవతియను బాలిక బహు రమ్యముగా పాడెను. ఈ సందర్భములో వాయుదేవుడు బాలికలపై విజృంభించెను గాని వారి ఆటలతో బాటు సరస సల్లాపము లాడి పోయెను.

సుమారు ౫ గంటలకు బాలికలకు పసుపు కుంకుమ లిచ్చి మంగళవాయిద్యములతో సాగనంపు సమయమున శంకరు గంగయ్యగారి కార్యభారకర్తలగు బొజ్జం నరసింహులుగారు బాలికల ఛాయాపటము మోటారువారి సహితము తీసుకొనిరి.

మాఊరి చిన్నపెద్దలు ముఖ్యముగా పోలీసుపటేలగు వేంకయ్యగారు న్యాయప్రవర్తనగలవారు దయచేసి బాలికలయొక్క విద్యాబుద్ధులను ధైర్యసాహసములను మెచ్చుకొనిరి. ఆంధ్రసోదరీ సోదరులు తమ బాలికలను పైపాఠశాలకు పంపి ధనసహాయము చేయుచు తోడ్పడగలరని నమ్ముచున్నాను. అనతికాలముననే గ్రామవాసులకు బాలికలకొరకు నగరమున వసతిగృహము నేర్పాటు చేయగలరని పాఠశాలాధికారులను ముఖ్యముగా పాఠశాల పోషకులగు రాజాబహద్దరు కొత్వాలు వేంకటరామారెడ్డి గారిని వేడుచున్నాను.

బి. ఏకాంబరము.
విద్యార్థిని.
తారామతిపేట.

తాండూరు వార్తలు

(ఒక విలేఖరి)

కొడంగల్; ౫_౬_౪౨

ఇదియొక జాగీరు గ్రామమైనను రైల్వే సౌకర్యము కలిగి గొప్పవర్తక స్థలమగుటచే, జనసంఖ్య దినదినాభివృద్ధి నొంది పట్టణముగా మారుచున్నది. ఇచ్చటివర్తకము చాల యభివృద్ధిలో నున్నది. ప్రతివారము మెన్నియోవేల వర్తకము జరుగుచుండును. ఇప్పుడు గ్రామములో ఎలక్ట్రీ దీపములగుటచే దీనిశోభ మరింత హెచ్చినది.

విద్యాస్థితి

జాగీరు ప్రభుత్వమువారిచే మాధ్యమిక పాఠశాల నెలకొల్పబడి యున్నది. ధనవంతులైన ఆంధ్రవర్తకు లెందరున్నను ఆంధ్రభాషగాని, ఆంధ్రులుగాని ఆదరింపబడుట లేదు. ఇట్టి గొప్పస్థలమున ఆంధ్ర వ్యక్తిత్వమును సూచించు పాఠశాలగాని, గ్రంథాలయముగాని లేదు.

దేవాలయములు

రెండుమూడు గొప్ప దేవాలయములు గలవు. వీటిలో భద్రప్ప నందీశ్వర దేవాలయములు ప్రసిద్ధములు. వీటికొరకు ప్రతి దుకాణమునందు అమ్మబడు సరకునుండి కొంతధనము వేశరింపబడుచుండును. దీనిసంఖ్య యించుమించు వెయ్యి రెండువేలైన కొంగలను ఈసొమ్ము ప్రతిసంవత్సరముజరుగు భద్రప్ప జాతరలోను యితర విషయములలోను వెచ్చింపబడుచుండును. వైశాఖ శు॥ ౪ మొదలు ౬ వరకు నగరేశ్వర దేవాలయమున హైదరాబాద శిలశాస్త్రిచే శ్రీశంకర జయంత్యుత్సవము జరుపబడెను. మూడురోజులు యథావిధి బ్రాహ్మణ భోజనము శంకరవిజయ పురాణపఠనము, హరికథ జరుపబడెను. మూడవనాడు కాకతాళీయ న్యాయముగ వేంచేసిన గొప్పకవులు, ఆంధ్రవిద్యా వాచస్పతి బిరుదాంకితులగు శ్రీ దోమా వేంకటస్వామి గుప్తగారిచే అష్టావధానము కడురమ్యముగ జరుపబడెను. ఆంధ్రదేశములోని పలుతావులలో అవధానములు జరిపి గౌరవముగా బడసిన బిరుదములు, సువర్ణ పతకములు వీరికి చాలా గలవు. వీరాదిశంకరుల కైంకర్యముగ ఉచితముగ అవధానము చేయదలచినను వైశ్య లోక సువర్ణపతకముచే వీరిని గౌరవించిరి. అవధానమననేమో నెరుగని యిచ్చటి ప్రజలకు, వైశ్యులకు వీరొక నూతనవిషయమును కనబరచి, ఉత్సవమును ప్రకాశవంతముగ జేసిరి. ఆంధ్రభాష అద్వైతమత వ్యాప్తమున కెంతవరకు తోడ్పడెనను విషయముపై వీరొక యుపన్యాసము గూడ గావించిరి.

గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము

జల్లాపురము

(ఒక విలేఖరి)

ఈ సంవత్సర జ్యేష్ట శు॥ ౯ (౨౯ వ తేదీ ౧౯౩౪ జూ.) శుక్రవారమునాడు రాయచూరు జిల్లాలోని అలంపూరు తాలూకాకు చేరిన యీ గ్రామములోని "శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆంధ్రభారతి గ్రంథాలయ భాండాగారము" యొక్క ప్రథమ వార్షికోత్సవము జరుగును. రాయచూరు విఖ్యాత న్యాయవాదులును, ప్రముఖులునునగు పండిత పి. కిషనరావు అధ్యక్షులుగా యెన్నుకొనబడి యున్నారు. సభ శుక్రవారము ౩ గంటలనుండి సాయంత్రము ౬ గంటలవరకు సమావేశమగును. గ్రంథాలయ నిర్వాహకుల పక్షమున పరస్థానికులకు భోజనవసతి యేర్పాటు చేయబడినది. ఈ సమావేశమునందు ఆంధ్రులు అధిక సంఖ్యయందు పాల్గొని సభ జయప్రదముగా జరుపగలరను నమ్మకము గలదు.

నిజాం రైల్వే ఉద్యోగుల సభ

మే ౧౮ వ తేదీనాడు సాయంత్రము ౭౹ గంటలకు లాలాగూడ ఇంజనీరింగు వర్కుషాపులలో పనిచేయు నిజాం రైల్వే ఉద్యోగులు మెట్టుగడ్డ మైదానమందు సభచేసిరి. మొదట అధ్యక్షులగు వైద్యనాథయ్యగారు ఇంగ్లీషులో ఉపన్యసించిరి అది తెనుగులోనికి తర్జుమా చేయబడెను. ప్రపంచము నెల్లెడల చూచినను ఆర్థికస్థితి ప్రబలమైయున్న పనివాండ్రు ఐక్యముతో సంఘముగచేరి ట్రేడు యూనియనుల సహాయమువలన తమ పరిస్థితులను బాగుపరచుకొనుటకు ప్రయత్నింపవలసినదని వారుపన్యసించిరి నిజాం రైల్వే అధికారులు పనివాండ్ర విషయములో దాక్షిణ్యము చూపుచున్నందులకు ఉపన్యాసకులు వారిని శ్లాఘించిరి.

అంతట హెడ్ క్వార్టర్సు శాఖయొక్క కార్యదర్శియగు పి. సుబ్బారావుగారుపన్యసించిరి. మెకార్తీ గారు రెండుసాలలక్రింద సెలవు పైకొనినప్పుడు యింజినీరింగు వర్కుషాపు కమిటీవారు క్రమముగా సమావేశముల జరుపుటలేదు అందువల్ల పనివాండ్రెన్నుకొన్న నాయకులకు బదులు షాపులోని మేస్త్రీలే పనివాండ్రతరఫున మాట్లాడుట తటస్థించినందువలన పనివాండ్ర నిజస్థితి పైవారికి తెలియుటలేదు. అందువల్ల అత్యధికసంఖ్య లోకోకారియేజి షాపులలో కార్మికుల చిక్కులింతకంటె యెక్కువ. కొంతకాలము టెంపరరీగ పనిచేయుచున్న వారికి ప్రమోషను లేకుండుటయు ఫిటింగు, యరెక్టింగు పనులవాండ్రు ఎండలో సౌకర్యములేనిచోట పనిచేయవలసి వచ్చుటయు విచారకరములు. పెద్దలైను శాఖనుండి చిన్నలైను శాఖకు మార్చబడిన ఫిట్టరు పనివాండ్రు చిన్నలైనులో పైస్థానములలో ఖాళీలు లేక ప్రమోషను పొందకుండుటనుగూర్చి వర్కుషాపు కమిటీద్వారా వర్క్సు మేనేజరుకు తెలుపబడెను. వారు విచారించెదమనిరి నానాటికి పనివాండ్రు మితిమీరి పనిచేయుచున్నారు. లోకోకారియేజి సూపరింటెండెంటు గారు మంచి హృదయము గలవారగుటచే న్యాయము కలుగజేయగలరని ఉపన్యాసకులు ఆశ తెల్పి ముగించిరి.

అంతట గిరిమహారాజుకు జేయధ్వనులతో సభ ముగిసెను.

నాంపల్లిలో ప్రార్థన కిబ్బందులు

మొహల్లా నాంపల్లిలో సుమారు ౫౦ మంది మతశాఖా కార్యదర్శికి తమ యిబ్బందులను తీర్చవలసి దరఖాస్తు పెట్టినారు దర్గా హజత్ యూసఫ్ సాహెబుగారి యొక్కయు, షెరిఫ్ సాహెబ్ గారి యొక్కయు భక్తుల ప్రార్థనలు యింట్లులేని పకీరులు బూతుల్లచె భంగపరచుచున్నవట క్రమముగా వి మూజంగాని లేవట అందువల్ల భక్తులనుండియే యిద్దరు అందరూ ఏర్పరచబడిరట క్రమమైన జమాతుగాని నియమితమైన నమాజు సమయముగాని లేదట.

eg No. M.2183

STAMP

Printed and published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy